# పత్రికా ప్రకటన

తేది.01.07.2017.

## బదిలీపై వెళుతున్న డి.సి.పిలకు వీడ్కోలు

ఈ రోజు అనగా ది.01-07-2017న గురునానక్ కాలనీలోని న్యాక్ కళ్యాణమండపంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ వారి ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్లుగా పనిచేసి వివిధ జిల్లాలకు ఎస్.పి.లుగా బదిలీ అయిన శ్రీ జి.వి.జి.అశోక్‌కుమార్ ఐపిఎస్ గారిని, శ్రీ పాలరాజు ఐపిఎస్ గారిని, మరియు డా॥ కోయా ప్రవీణ్ గారిని నగర పోలీస్ కమీషనర్ గారు పూలమాలతో సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు కొత్తగా నగర శాంతిభద్రతల డిప్యూటీ పోలీస్ కమీషనర్లుగా బాధ్యతలు తీసుకున్న శ్రీ గజరావు బుపాల్ ఐపియస్, శ్రీ క్రాంతిరాణా టాటా ఐపియస్ గారు, మరియు డిప్యూటీ పోలీస్ కమీషనర్ సిటీ సెక్యూరిటీ వింగ్ శ్రీ ఆమర్‌నాథ్ గారు, విజయవాడ నగర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --